RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 144 బుధవారం మార్చి 19 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# వివాహ వేడుకలో పాల్గొన్న కల్వకుంట్ల వంశీ ధర్ రావు



**-నూతన వధూవరులను ఆశీర్వదించిన**
**-కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు**



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలోని కేవిఆర్ ఫౌండేషన్ సభ్యుడు ప్రేమ్ కుమార్ సోదరుడు రాజ్ కుమార్ రమ్య వివాహం వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కె.వి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుడి కుటుంబ సభ్యులను పరమర్శించిన కల్వకుంట్ల వంశీధర్ రావు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:బాల్యమిత్రుడు, సిద్దిపేట వాస్తవ్యులు నక్షత్రం శ్రీహరి మాతృమూర్తి నక్షత్రం రత్నమ్మ పరమపదించారు అనే విషయం తెలుసుకొని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు మరియు మిత్ర బృందం కెవిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుంట్ల వంశీ ధర్ రావు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:సిద్దిపేట వాస్తవ్యులు వైశ్య భవన్ మాజీ అధ్యక్షులు గట్టు రవీందర్ పరమపదించారు అనే విషయం తెలుసుకొని వారిని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు

# లక్షరూపాయల విరాళం కల్వకుంట్ల వంశీధర్ రావు



**-శీఅభయాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి అండగా నిలిచిన కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వకుంట్ల వంశీధర్ రావు**
**-పునర్నిర్మాణానికి చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా**
**-తక్షణమే స్పందించి లక్ష రూపాయల విరాళం అందజేయడం జరిగింది**
**బిఆలయ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు**

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి కమిటీ సభ్యులు కల్వకుంట్ల వంశీధరావును చేయూత ఇవ్వాలని తెలపగా వారు తక్షణమే స్పందించి లక్ష రూపాయల విరాళం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తుల స్వీకరణ...

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట: అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి...... కాంగ్రెస్ పార్టీ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు గారు ...... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం నేటి నుంచి దరఖాస్తులను స్వీకరించనుంది. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుంది. క్యాటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది. క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ



ఇవ్వనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని మైనార్టీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్: చేసుకొని మూడు లక్షల లోన్ తీసుకుని వారింట ఆనందాన్ని నింపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు